కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

శుక్రవారం 12, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## రైతులను ఆదుకునేది
# బీఆర్ఎస్ ప్రభుత్వం

- రైతులు పండించిన ప్రతి గింజా కొంటాం..
- రైతుల కష్టాన్ని ఎరిగిన మహనీయుడు మన కేసీఆర్
- మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన బాధ్యత మనదే అని, రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ అండగా ఉంటారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మార్క్ ఫెడ్ అధ్వర్యంలో చింతకాని మండల కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన పంట నష్టపోకుండా ఉండేందుకు, రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అందుకే అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొంటామని ముఖ్యమంత్రి కేసీఅర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే రైతు సంక్షేమ ప్రభుత్వం అని, వ్యవసాయాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఒకే ఒక వ్యక్తి కేసీఅర్ గారు అని ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రభుత్వమే మొక్క జొన్నలను కొనాలను ముఖ్యమంత్రి కేసీఅర్ నిర్ణయించారని పేర్కొన్నారు. వరితో పాటుగా మొక్కజొన్న సాగు కూడా లాభసాటి గా ఉందని, మొక్కజొన్న ను కోళ్ల పరిశ్రమ, బిస్కెట్ తయారీకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఎంపి నామా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కురకుల నాగభూషణం, డీసీఎంసీ చైర్మన్ శేషగిరిరావు, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వర్లు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి విజయ కుమారి, మర్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సునీత, పీఏసీఎస్ చైర్మన్, సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
# మెగా జాబ్ మేళా

ఖమ్మం క్రైం, కెరటం న్యూస్



పలు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ నెల 21వ తేదిన నగరంలోని ఎస్ బీ ఐ టీ ఇంజనీరింగ్ కాలేజ్ అవరణలో "మెగా జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఈరోజు అవిష్కారింవారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... వంద వరకు ప్రవేటు,కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళాల ద్వారా సుమారు నాలుగు వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉత్సాహవంతులైన యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొవాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అర్హులైన యువతీ యువకులు వారి పూర్తి వివరాలు స్ధానిక పోలీస్ స్టేషన్ లలో ఈనెల 18 వ తేది లోపు స్వయంగా సమర్పించాలని సూచించారు. దీనికి సంబంధించిన దరఖాస్తు కూడా ఆయా పోలీస్ స్టేషన్ లలో అందుబాటులో వుంటాయని తెలిపారు. జాబ్ మేళా అనంతరం ఉద్యోగాల నియామక వివరాలు తెలియజేయబడుతుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అనేక కంపెనీలు వస్తున్నందున కనీసం 10 రెస్యూమ్ ఫైల్స్ తయారు చేసుకుని రాగలరని అభ్యర్ధులకు మనవి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, సీసీఆర్బీ ఏసీపీ వెంకటస్వామి, సిఐ తుమ్మ గోపి, చందర్ పాల్గొన్నారు.

## అనాథ ను అక్కున చేర్చుకున్న
# వద్దిరాజు రవిచంద్ర



- అన్ని తానై వద్దిరాజు పెద్దదిక్కయ్యాడు..
- అంగరంగ వైభవోపేతంగా వివాహం జరిపించిన ఎంపీ వద్దిరాజు దంపతులు

వనం నాగయ్య, కెరటం న్యూస్



అందరూ ఉన్న ఎందరో అనాథాలుగా మిగిలిపోయే వాళ్ళ ను సమాజంలో మనం చూస్తుంటాం.రక్త సంబంధికులే బద్ధ శత్రువులుగా మారి విచక్షణ కోల్పోయి ఆస్తి,అంతస్థుల కొరకు విడిపోయే వాళ్ళను కూడా చూసుంటాం.నాలుగేళ్ళ వయసు లోనే తల్లిదండ్రులను కోల్పోయి,అనాథగా మిగిలిన నాలుగేళ్ళ బాలుడిని దగ్గర కు తీసుకుని,అక్కున చేర్చుకుని వారి ఇంట్లో ఓ వ్యక్తిలా పెంచి పెద్ద చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతుల ఉదార స్వభావానికి ఇప్పుడు అందరూ ఫిదా అవుతున్నారు. మహబూబాద్ జిల్లా ఇనాగుర్తి గ్రామానికి చెందిన ఆకుల సత్యం హెూమ్ గార్డ్‌గా పనిచేవాడు. ఆకుల సత్యం, నాగమ్మ దంపతుల ఏకైనా సంతానమే మనం చెప్పుకునే అనాథ రాజు. తల్లిదండ్రుల అకాల మరణంతో బాల్య దశ నుంచి రాజు ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అక్కున చేర్చుకుని పెద్దదిక్కయ్యాడు. రాజును పెంచి పెద్దచేయడమే కాకుం డా, మంచి భవిష్యత్ ఇచ్చి... ఇప్పుడు ఓ ఇంటి వాడిని చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఋణం రాజు ఏవిధంగా తీర్చుకోగలడని,రాజు వివాహంకు వచ్చిన ప్రతి ఒక్కరూ చర్చించుకున్నారు. ఖమ్మం నగరంలోని గురువారం టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన రాజు వివాహంకు అటెండయ్యి, తల్లిదండ్రుల బాధ్యతను తీసుకుని... రాజు దంపతులను వద్దిరాజు రవిచంద్ర,విజయలక్ష్మి దంప తులు ఆశీర్వదించడంతో రాజు ఆనందానికి అవధులు లేకుండా పోయింది. రాజు, ప్రతిభ వధూవరులను వద్దిరాజు కిషన్ ,శశిరేఖ దేవేందర్,ఇందిరమ్మ, వెంకటేశ్వర్లు,ఉమా మహేశ్వరీ, కమలమ్మ, వద్దిరాజు మోహన్, వాసవి, పెద్ద వెంకటేశ్వర్లు, పద్మ,మరియు డాక్టర్ గంగుల గంగా భవాని,వద్దిరాజు నిఖిల్ చంద్ర, వద్దిరాజు శ్రీనివాస్,సంగిశెట్టి రాంమూర్తి,పద్మ దంపతులు శీలం సత్యనారాయణ,లక్ష్మీ కుటుంబ సభ్యులు నిండు మనసుతో నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన 24,35,500 రూ. విలువచేసే 32 సీఎం సహాయ నిధి చెక్కులను వివిధ వైద్య సేవలను ప్రైవేట్ హాస్పిటల్ లలో పొందిన లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య సేవలను పొందిన నిరుపేదలను ఆదుకునే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో వందలాది నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కుల ద్వారా చేయూతనిస్తున్న ఏకైక



ముఖ్యమంత్రి కేవలం కేసీఆర్ గారు మాత్రమేనని వారు తెలిపారు. నిరుపేదలకు చేయూతనిచ్చేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తన సిఫార్సుతో ఎంతోమంది నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసేందుకు అవకాశం కలిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి వారి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న వివిధ లబ్ధిదారులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు చింతనిప్పు చైతన్య, కొనిజర్ల జడ్పిటిసి పొట్ల కవిత, పొట్ల శీను, ముత్యాల వెంకట అప్పారావు, తిరుమల పాలెం మండలం పీఏసీఎస్ చైర్మన్ చామకూరి రాజు, వేణు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండగలా బానోత్ మృగేందర్ లాల్ ఐఏఎస్, శ్వేత సుమన్ ఐఏఎస్ ల వివాహ వేడుక

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ తనయుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ వివాహ వేడుక కొనిజర్ల మండలం ఇండో ఖాతర్ లో జరిగింది ,బానోత్ మదన్ లాల్ తనయుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నికి చెందిన శ్వేత సుమన్ తో జరిగిన వివాహ వేడుక కన్నుల పండగ కొనసాగింది. ఈ వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మంత్రి సత్యవతి రాథోడ్,ఎంపీ నామ నాగేశ్వరరావు,రాజాసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే లు సండ్ర వెంకట వీరయ్య,పోదెం వీరయ్య,బాణోత్ హరి ప్రియ, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ,జడ్పీ చైర్మన్ కమలరాజూ,మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,కొత్తగూడెం జడ్పీటీసీ కోరేం కనకయ్య పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం లో మృగెందర్ లాల్, చిదంబరంలో శ్వేతా సుమన్ జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వీరి వివాహానికి ఖమ్మం కలెక్టర్ గౌతం సిపి విష్ణు వారియర్ తోపాటు పలు రాష్ట్రాలకు చెందిన ఐఎఎస్ లు ఐపీఎస్ లు వివాహ వేడుకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేశారు.



# పేదింటి ఆడబిడ్డలకు మోహన్ అన్న కానుక

**కారేపల్లి, కెరటం న్యూస్**

కారేపల్లి మండలం కొత్తూరు తండాలో లో పర్యటించిన బీజేపైయం ఖమ్మం జిల్లా ఇంచార్జ్ వైరా నియోజకవర్గ నాయకులు కట్రావత్ మోహన్ నాయక్ ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శిం చారు. కారేపల్లి మండలం లో విస్తృతంగా పర్యటిస్తున్న మోహన్ నాయక్ ప్రజల్లో తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజల బాగోగులు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలు తమ కుటుంబం లో వ్యక్తి గా స్వాగతం పలికారు కొత్తూరు తండాలో పెళ్లి చేయముక్కబోతున్న బాణోత్ కమల హేమ ల కుమార్తె శిరిషను ఆశీర్వదించి పెళ్లికి మోహన్ అన్న కానుకగా పుస్తెలు మెట్టెలు అందించారు. అలాగే మోహన్ నాయక్ గారు మాట్లాడుతూ వైరా అసెంబ్లీలో వివాహం చేసుకోబోయ్యే ప్రతి పేదింటి అడబిడ్డలకు పుస్తెలు మెట్టెలు ఒక అన్న లా అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కరేపల్లి మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడ ను కలిసిన ఏపీఆర్ఓ వల్లోజి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అదనపు పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ను అందజేసిన వల్లోజి శ్రీనివాస్ రావును ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అభినందించారు.

# కొనసాగుతున్న జూనియర్ పంచాయతి కార్యదర్శుల సమ్మె



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

జూనియర్ పంచాయతి కార్యదర్శుల 14 రోజు సమ్మె లో భాగముగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా జూనియర్ పంచాయతి కార్యదర్శుల వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యములో అన్ని మండలాల జూనియర్ పంచాయతి కార్యదర్శులు కొత్త కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమము చేపట్టడం జరిగినది . రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ని జూనియర్ పంచాయతి కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజషన్ చేసి జిఓ విడుదల చెయ్యవసిందిగా డిమాండ్ చేశారు . నాలుగు సంవత్సరాలు కాలాన్ని సర్వీస్ గా పరిగణిస్తూ రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేయడం జరిగినది . కన్వార్టడ్ జెపియస్ మరియు ఒపీయస్ లను కూడా వెంటనే రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు లు సైదులు, సెక్రట్రీస్ కిరణ్ , వినోద్ , కోశాధికారి శ్రీనివాస్ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఫజల్ , మురళి మరియు అన్ని మండలాల అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు, అన్నిమండల జూనియర్ పంచాయతి కార్యదర్శులు పెద్ద ఎత్తులో పాల్గొనడం జరిగినది.

# మానవత్వం చాటుకున్న వైరా ఏసీపీ రెహమాన్





## ప్రమాదం జరిగిన యువకుడిని తన వాహనంలో ఆసుపత్రికి తరలించిన ఘటన

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఒకవైపు భారీగా కుండపోత వర్షం.. మరోవైపు ఎటువంటి వాహనాలు రాకపోకలకు వీలు లేకుండా ఉంది. ఈ నేపథ్యంలో అటుగా వెళుతున్న వైరా ఏసిపి రెహమాన్ ప్రమాద ఘటనను చూసి చలించి మానవత్వాన్ని చాటుకున్న ఘటన గురువారం ఖమ్మంజిల్లా కొనిజర్ల, చింతకాని మండలాల సమీ పంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. కోదు మూరు, వందనం మధ్యలో గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి నిర్మా ణ పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూలీలు స్తంభాలు వేస్తూ పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో అకస్మాత్తుగా ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలుల దుమారానికి కూలి పని చేస్తున్న ఉత్తరప్రదేశ్ యువకుడు బబ్లు కాలు పై స్తంభం పడిపోయి పూర్తిగా నుజ్జునుజ్జ అయింది. దీంతో ఈదురుగాలులు భారీ వర్షానికి అటుగా ఎటువంటి వాహనాలు కూడా రాకుండా నిలిచిపో యాయి. ఈ నేపథ్యంలో మంత్రి పర్యటనలో భాగం గా అటుగా వెళుతున్న వైరా ఏసిపి రెహమాన్ ఆ ప్రమాదాన్ని గమనించి ఎటువంటి వాహనాలు రాకపోవడంతో వెంటనే తన వాహనం ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఏసీపీ గన్ మెన్ తో పాటు డ్రైవర్, సిబ్బంది ఆ యువకుడిని పట్టుకొని కారులోకి ఎక్కించి ఏసిపి దగ్గరుండి ఆసుపత్రిలో చేర్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే మానవత్వంతో స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్లిన ఏసీపీతోపాటు గన్ మ్యాన్, డ్రైవర్ సిబ్బందిని అక్కడున్న స్థానికులు అభినందనలు తెలిపారు.

# నూతన వధూవరులకు పొంగులేటి ఆశీర్వాదం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా సత్తుపల్లి, వైరా, ఖమ్మం, మధిర, పాలేరు నియోజవకవర్గాలను సందర్శించారు. ఆయా నియోజకవర్గ మండలాల్లోని గ్రామాల్లో జరిగిన పలు వివాహా వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సత్తుపల్లి మండలంలోని రుద్రాక్షపల్లి గ్రామంలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ బాబు, బొర్రా రాజశేఖర్, విజయబాయి, సూతగాని జైపాల్ ఉన్నారు.



# వీడియో జర్నలిస్ట్ గణేష్ కుటుంబానికి అండగా ఉంటా : మంత్రి పువ్వాడ

**అనారోగ్యంతో ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గణేష్**

**టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు ఇచ్చిన సమాచారంతో తక్షణం స్పందించిన మంత్రి**

**వైద్యులకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని వాకప్ చేసిన మంత్రి**

**గణేష్ కుటుంబం దగ్గర ఒక్క రూపాయి కూడా బిల్ తీసుకోవద్దని పూర్తి బిల్లు తానే భరిస్తానని ప్రశాంతి హాస్పిటల్ యాజమాన్యానికి తెలిపిన మంత్రి పువ్వాడ**

**మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపిన యూనియన్ నేతలు**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బ్రెయిన్ స్ట్రోక్‌తో రెండు రోజులుగా ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వీడియో జర్నలిస్ట్ గణేష్ కుటుంబానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండగా నిలిచారు. గణేష్ ఆరోగ్యం సరిగా లేదని.. ఐసియులో ఉన్నాడని ఈరోజు ఉదయం టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకుల ద్వారా సమాచారం అందుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తక్షణం స్పందించారు. ప్రశాంతి హాస్పిటల్ డాక్టర్.. భరత్‌బాబుకు ఫోన్ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గణేష్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ప్రస్తుత కండిషన్ ఎలా ఉంది?, ఎలాంటి వైద్యం అందిస్తున్నారు ?, అదనంగా ఏదైనా వైద్య సేవలు అవసరం పడతాయా ?.. అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గణేష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని మరో రెండు మూడు రోజుల్లో పూర్తిగా కోలుకుంటాడని డాక్టర్ భరత్ బాబు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నామని వివరించారు. గణేష్ కుటుంబం దగ్గర ఒక రూపాయి కూడా బిల్ రూపంలో తీసుకోవద్దంటూ భరత్ బాబులు కోరిన మంత్రి అజయ్ కుమార్.. ఆ బిల్లు తానే భరిస్తానంటూ హామీ ఇచ్చారు. గణేష్ కు మంచి మెరుగైన వైద్యం అందించాలని పూర్తిగా కోలుకునే వరకు జాగ్రత్త తీసుకోవాలని పువ్వాడ అజయ్ కుమార్ డాక్టర్ బాబుకు సూచించారు. మంత్రి స్పందన, తక్షణ సాయం పై టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. అన్నా.. అని పిలిస్తే నేను ఉన్నానంటూ మంత్రి అజయ్ కుమార్ స్పందించిన తీరు జర్నలిస్టులకు కొండంత మనోధైర్యాన్ని ఇచ్చిందని వారికి సదా రుణపడి ఉంటామని జిల్లా నాయకత్వం ప్రకటించింది. గణేష్ కుటుంబానికి అన్ని విధాల టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) అండగా ఉంటుందని యూనియన్ నాయకులు తెలిపారు.. మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లిన వారిలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆకుతోట ఆదిరానాయణ జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను, ప్రశాంత్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలెక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్ పాల్గొన్నారు.

# నేడు ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన

కెరటం న్యూస్, ఖమ్మం, మే 11:

"ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం-తయారీ సంస్థల క్రమబద్ధీకరణ" క్రింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈరోజు (శుక్రవారం) ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు భక్త రామదాసు కళాక్షేత్రం, పాత బస్ స్టేషన్ దగ్గర, ఖమ్మం నందు ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమము నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అష్టలక్ష్మి ఎంటర్ ప్రైజస్, కార్తికేయ ఎంటర్ ప్రైజస్, బెస్ట్ ఇంజనీరింగ్ సంస్థల ద్వారా రోస్టర్ ఆయిల్ ఎక్సపెల్లర్, పల్వరైజర్, దాల్ మిల్, ఇండియన్ స్నాక్స్ మేకింగ్ ఎక్విప్మెంట్, అన్ని రకాల ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీలను ప్రదర్శించబడతాయన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వ్యవసాయ ఆధారిత యూనిట్లను నెలకొల్పేందుకు ఔత్సహికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్సాహవంతులకు ఈ రోజునే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడునని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని ఔత్సహిక పారిశ్రామికవేత్తలు, నిరుద్యోగ యువత, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ కార్యక్రమం లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీపీఐ (ఎం) మద్దతు

**కలెక్టరేట్ ఎదుట ఆందోళనలో పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా**



కెరటం న్యూస్, ఖమ్మం, మే 11:



నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ ముగిసిన నేపథ్యంలో సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలనే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ న్యాయ సమ్మతమైనదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీపీఐ (ఎం) తరపున గురువారం మద్దతు ప్రకటించారు. ఇప్పటికే తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఈ విషయమై ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుకు లేఖ రాసినట్లు తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ నెరవేరేవరకు సిపిఐ(ఎం) అండగా ఉంటుందన్నారు. పార్టీ శ్రేణులు కూడా ఆయా మండలాల్లో జరిగే ఆందోళనలకు మద్దతు ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆందోళన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. జేపీఎస్ లను పర్మినెంట్ చేయకపోగా టెర్మినేట్ చేస్తామని అల్టిమేటం జారీ చేయడంపై మండిపడ్డారు. ఎంపీడీవోలు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విధుల్లో చేరాలని ఒత్తిడి చేయడం, లేదంటే తొలగిస్తామని హెచ్చరిస్తుండడం సరికాదన్నారు. గతంలో ఎంపీడీవోలు కూడా ఇలాంటి ఆందోళనలు నిర్వహించిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఇటీవల జాతీయ స్థాయిలో రాష్ట్రానికి 13 స్వచ్ఛ అవార్డులు రావడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎనలేనిదని అన్నారు. అటువంటి కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయకపోగా తొలగిస్తామని హెచ్చరిస్తుండడం, నోటీసులు జారీ చేయడం వంటి చర్యలు ప్రభుత్వానికి తగవన్నారు. జేపీఎస్ ల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు ఆందోళనలకు తమ మద్దతు వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, ఐ.ఎఫ్.టి.యు. నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# తునికాకు కార్మికులకు కల్లాలలోనే నగదు చెల్లించాలని సిపిఎంఎల్ ప్రజా పందా ధర్నా

కెరటం న్యూస్ మే 11 దుమ్ముగూడెం :

తునికాకు కార్మికులకు కళ్ళంలోనే డబ్బులు చెల్లించాలని తునికాకు బానసుని అన్ని గ్రామాలకి వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజాపంథా దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తునికాకు కార్మికులకు బోనస్ నగదు అకౌంట్లో వేస్తామని ఫారెస్ట్ అధికారులు కాంట్రాక్టర్లు అమాయక గిరిజల్ని మోసం చేస్తున్నారని పెండింగ్లో ఉన్న బోనస్ అన్ని గ్రామాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు తునికాకు కార్మికులకు కళ్ళలలోనే డబ్బులు ఇవ్వాలని లేని పక్షంలో పక్షాన తునికాకు బోరాలను బయటకు తరలించకుండా అడ్డుకుంటామని అన్నారు తునికాకు కళ్ళేదారులకు జీతాలు పెంచాలని గాలికట్టల పేరుతో కోత పెట్టవద్దని తునికాకు కోసే క్రమంలో కార్మికులకు వడదెబ్బ ఇతర ప్రమాదాలు ఏమైనా జరిగి మరణిస్తే తునికాకు కార్మికుల కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు సుమతి మహేశ్వరి కృష్ణ లక్ష్మి వీరమ్మ స్రవంతి సీతమ్మ నరసింహారావు సీత పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు



కెరటం న్యూస్, ఖమ్మం, మే 11:

ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి అవసరమైన చికిత్సలు అందించడంతో పాటు రీడింగ్, ప్రిస్క్రిప్షన్ కళ్లజోళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం నగరం 58 వ డివిజన్ రాపర్తినగర్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, నగరమేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎక్కువ శాతం జనాభా దృష్టిలోపాన్ని అశ్రద్ధ చేస్తారని, సర్వేంద్రియానాం "నయనం ప్రధానం" అన్న నానుడిని మన ముఖ్యమంత్రివర్యులు సాకారం చేసే దిశగా జనవరి 18వ తేదీన మన ఖమ్మం జిల్లాలోనే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 55 బృందాలతో 100 రోజుల పాటు ఎక్కడికక్కడ కంటి వెలుగు కేంద్రాలను ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రులకు వెల్లనవసరం లేకుండా మీరు ఉండే ప్రదేశాలలోనే కంటి వెలుగు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా అక్కడే పరీక్షలు నిర్వహించి అవసరమైన కళ్లజోళ్ళను అందించడం ద్వారా దృష్టిలోపాలన్ని నివారించవచ్చని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అంధత్వ నివారణకు గాను ఖమ్మం నగరంలో ప్రతి డివిజన్‌లో కంటివెలుగు కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దృష్టిలోపాన్ని గుర్తించి అవసరమైన కళ్లజోళ్ళను అందించడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. మాలతీ, డిప్యూటీ డి.ఎమ్. అండ్. హెచ్. ఓ. రాంబాబు, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 1/70 చట్టానికి విరుద్ధంగా భూ క్రయ విక్రయాలు జరుగుతున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలి

## : సోంది మల్లు దొర డిమాండ్

**కెరటం న్యూస్ మే 11 దుమ్ముగూడెం :**
ఏజెన్సీ చట్టం 1/70 కి విరుద్ధంగా నడికుడి కాళికామాత గుడి పరిసర ప్రాంతాలలో భూములను క్రయవిక్రయాలు జరుగుతున్న గిరిజనేతరులపై ఎల్ టి ఆర్ కేసులు నమోదుచేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర ప్రభుత్వం అధికారులను డిమాండ్ చేశారు కాళికామాత గుడి పరిసర ప్రాంతాలలో భూములు క్రయవిక్రయాలు జరుగుతున్న విషయం తెలుసుకున్న ఆ సంఘం నాయకులు గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా క్రయవిక్రయాలు జరుగుతున్న భూములను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలు ఎవరికి వర్తిస్తున్నాయో సమాధానం చెప్పాలంటు అధికారులను డిమాండ్ చేశారు కాళికామాత గుడి పరిధిలోగల భూములను కొంతమంది గిరిజనేతర్లు బహిరంగంగా విచ్చలవిడిగా క్రయవిక్రయాలు జరుగుతుంటే మండల రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు ఏజెన్సీ చట్టాలకి విరుద్ధంగా ఏజెన్సీ భూములు గిరిజనేతర్లకి అమ్మకాలు కొనుగోలు చేయడం అనేది చెల్లుబాటు అయితదా? అధికారుల ప్రోత్సాహంతోటే కొంతమంది గిరిజనేతర్లు భూమును ప్లాట్లు చేసి కోట్ల రూపాయలు వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు మండలంలో పలుచోట్ల అక్రమంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని మద్యం బెల్టు



షాపులు నిర్మించి వ్యాపారంగా కొనసాగిస్తున్న అధికారులకు పట్టవా అని అన్నారు మండల రెవెన్యూ అధికారులు ఆదివాసులకు వారసత్వ పట్టాలు చేయడానికి ఆదివాసుల సొంత భూములకు పట్టాలు చేయడానికి అనేక నిబంధనలు అడ్డొస్తాయి కాని భూములు కొనుగోలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న గిరిజనేతరులకు మాత్రం ఏ నిబంధనలు వర్తించవు ఎందుకని ప్రశ్నించారు కాళికామాత గుడి పరిసర ప్రాంతాలలో 1/59 1/70 చట్టాలకు విరుద్ధంగా భూములు కొనుగోలు చేసి పట్టాలు పొందిన గిరిజనేతరుల వివరాలు ఆధారాలు సేకరించి వాటిపై తక్షణమే ఎల్ టి ఆర్ కేసు నమోదు చేసి పట్టాల రద్దు చేయాలని డిమాండ్ చేశారు

ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు భూములు కొనగోలు చేసిన అక్రమ పట్టాలు పొందిన వివరాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో కాక రాంబాబు కురసం మోహన్ సొంది శీను జగడి రమేష్ వీరబాబు నారాయణ నాగేశ్వరావు శీను తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లులకు రవాణా అయ్యేలా పకడ్బందీ చర్యలు : కలెక్టర్

**ఖమ్మం, కెరటం న్యూస్**



ధాన్య సేకరణ కేంద్రాల్లో సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లులకు రవాణా అయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో ధాన్య సేకరణ, రవాణాపై సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 236 ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, ఇప్పటి వరకు 143 కేంద్రాల ద్వారా 5,781 మంది రైతుల నుండి 52,967.080 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చెందినట్లు ఆయన తెలిపారు. 49,568.200 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత మిల్లులకు తరలించినట్లు ఆయన అన్నారు. రవాణాకు వాహనాల ఏర్పాటు వెంట వెంటనే చేపట్టాలన్నారు. ధాన్య సేకరణ ఎక్కువగా జరుగుతున్న కేంద్రాల వద్దకు అవసరమైన లారీల ఏర్పాటు చేయాలన్నారు. 300 లారీలను అందుబాటులో ఉంచుకొని, రవాణా వేగవంతం చేయాలన్నారు. గన్నీ బ్యాగులు అవసరమైన చోట ముందస్తుగా అందజేయాలన్నారు. రైతులకు ఏ దశలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. తరుగు, సమయానికి లారీలు రాకపోవడం, కాంటా చేయకపోవడం తదితర సమస్యలు ఎదురైతే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1077, 9063211298 లకు కాల్ చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ సోములు, సహాయ మేనేజర్ నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం



**రహదారులపై చెట్లు విరిగిపడి ప్రయాణ రాకపోకలకు తీవ్రతరాయం**

**అనేక చోట్ల నేలకొరిగిన చెట్లు**

**విద్యుత్తు తీగలపై వేలాడుతున్న చెట్ల కొమ్మలు**

**అనేక గ్రామాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం**

**కెరటం న్యూస్ మే 11 దుమ్ముగూడెం :**
మండలంలో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా భారీగా బలమైన గాలులు వీయడంతోపాటు భారీ వర్షం కురిసింది దీంతో సీతా నగరం గ్రామంలో చర్ల భద్రాచలం ప్రధాన రహదారిపై భారీ వృక్షం నేలకొరిగింది దీంతో ప్రయాణ వాహన రాకపోకలు స్తంభించాయి దీంతోపాటు చిన్న బండి రేవు గుబ్బల మంగి వాగు బ్రిడ్జి మధ్య ప్రాంతంలో కూడా భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా పడడంతో ఆ ప్రాంతంలో కూడా వాహన రాకపోకలు నిలిచి పోయాయి ఈ ప్రధాన రహదారిపై సాధారణంగా రాకపోకలు సాగించి వాహనాలతో పాటు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కి మట్టిని తరలించే భారీ టిప్పర్లు రాకపోకలు కూడా నిలిచిపోయాయి దీంతో సంబంధిత కరకట్ట నిర్మాణ పనిలో ఉన్న జెసిబి తో రోడ్డుకి అడ్డంగా పడ్డ వృక్షాలను తొలగించడంతో రాకపోకలు తిరిగి కొనసాగాయి అనేక గ్రామాలలో వ్యవసాయ పొలాలలో భారీ వృక్షాలు నేలకొరగగా పెద్ద బండి రేవు ములకనాపల్లి పులి గుండాల గ్రామాలకు వెళ్ళు విద్యుత్ లైన్ పై చెట్ల కొమ్మలు విరిగిపడి ఆ గ్రామాలకు విద్యుత్ సరఫరా కూడా నిలిచి పోయింది దీంతోపాటు పాఠశాల గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలలో అనేక గడ్డీలు పైకప్పులు భారీగాలికి లెగిసి దెబ్బతిన్నాయి



